

## కోర్టు నిర్మాణానికి స్థలం అప్పగింత

హుజూర్ నగర్, మార్చి 15 (జనంసాక్షి):
గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాయవాదులకు కోర్టు నిర్మాణానికి, న్యాయమూర్తుల గృహ సముదాయానికి ప్రభుత్వ స్థలాన్ని ఇప్పిస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం స్థానిక రెవెన్యూ అధికారులు రామస్వామి గట్టు వద్ద ఒక్క ఎకరం 35 కుంటల ఇండ్ల స్థలాన్ని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ కు అప్పగించి స్వాధీన పరిచినారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కోర్టు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కోర్టు భవన సముదాయం, న్యాయమూర్తులకు గృహ సముదాయం నిర్మాణాలకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, న్యాయ వాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చల్లా కృష్ణయ్య, నాగేష్ రాథోడ్, రామినేని వెంకటేష్, అడవి రాముడు, వెంకటేష్ నాయక్, రామ లక్ష్మారెడ్డి, మండల సర్వేయర్ రోజన్ కుమార్, పలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయ, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లకుంట లో నామ జన్మదిన వేడుకల సందర్భంగా గారపాటి దంపతుల దాతృత్వం

దమ్మపేట మార్చి 15 (జనం సాక్షి):
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్,ఫీడ్ దా నీడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్, దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం నల్లకుంట గ్రామానికి చెందిన 75 సంవత్సరాల వృద్ధురాలు ఊకే. ఈతమ్మ నివాస గృహం శిథిలావస్థకు చేరుకొనగా రేకులు వేయించి 32 వేల రూపాయలతో గృహాన్ని పునర్నిర్మించి ఆమెకు ఈరోజు అందజేసినారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నల్లకుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సోడెం వెంకట్, వంకా జేమ్స్, పొట్టా వీరాస్వామి, పర్సిక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టీకాలను రైతులు వినియోగించుకోవాలి..

### జిల్లా పశు వైద్య , పశుసంవర్ధక అధికారి - ఎ.కుమారస్వామి..




చిలుకూరు,మార్చి15(జనంసాక్షి) :
మండల కేంద్రములోని పశువైద్యశాలలో జాతీయ పశు వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి ఎ.కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి పశువుకు తప్పకుండా టీకాలు వేయాలని అన్నారు. ఈ నెల 18 నుండి ఏప్రిల్ 14 వరకు మండల వ్యాప్తంగా నిర్వహించే టీకాల కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. గ్రామ రైతులు నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్త చిలుకూరు రైతులు పశువులను పశువైద్యశాలకు తీసుకువెళ్లడానికి మెయిన్ రోడ్డు దాటి వెళ్లడం ఇబ్బందిగా ఉండటం వలన ఉప కేంద్రమును కొత్త చిలుకూరులో ఏర్పాటు చేయాలని కోరారు. డి.ఎల్.డి.ఏ మాజీ డైరెక్టర్ కస్తూరి నరసయ్య మాట్లాడుతూ మండల కేంద్ర పరిధిలో ట్రైనింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమస్యలపై జిల్లా అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ సహాయ సంచాలకులు పి. పెంటయ్య, పశువైద్యాధికారి కె.వీరారెడ్డి, స్థానిక రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి..

### జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్





చందంపేట మార్చ్ 15 జనంసాక్షి:
గుండు తండాలో పనిచేసే ఉపాధ్యాయురాలును అక్రమంగా మిర్యాలగూడకు డిప్యూటేషన్ పంపడం ఏమిటి? ఎంఈఓ సమాధానం చెప్పాలని డిమాండ్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చందంపేట మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెల్లవారి పల్లి గ్రామం బాపన్ మోట్ తండా జగన్ నాయక్ తండాలో విద్యార్థులు 16మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ పని చేయాల్సిన ప్రధానోపాధ్యాయుడు జీతాలు చేసే నెల చివరి రెండు మూడు రోజుల్లో మాత్రమే వచ్చి సంతకాలు పెట్టుకొని పోవడం జరుగుతుంది. ఇక్కడ ఒక వాలంటరీని పెట్టుకుని విద్యార్థులకు సరైన విద్యాబోధన అందించకుండా కాంప్లెక్స్ హెడ్మాస్టర్, చందంపేట మండలం ఎంఈఓ లను చేతిలో పెట్టుకొని పాఠశాలలకు రాకుండా మేనేజ్ చేసుకుంటున్న బాపట్ మెట్ జగన్ తండాలో ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేయాలనిడిమాండ్ చేశారు. ఈరోజు ఈ పాఠశాలలో 8 మంది విద్యార్థులు హాజరైనారు ఇక్కడ ప్రధానోపాధ్యాయులు కానీ మరియు పెట్టిన వాలంటరీ గాని విధులకు హాజరు కాకపోవడంతో మారుమూల ప్రాంతాలలో ఉన్న గిరిజన తండాలలో విద్యార్థులు మాకు ఏ ఉపాధ్యాయుడు వచ్చి పాటలు చెప్తారా అంటూ ఎదురు చూస్తున్న పరిస్థితి తెల్దార్ పల్లి గ్రామం లో బాపన్ మెట్ జగన్ తండాలో విద్యార్థుల పరిస్థితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయకూడదని మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని ఉద్దేశం అన్ని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించి మారుమూల గిరిజన తండాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఆలోచిస్తుంటే ఇలాంటి బడికి బడిపంతులను ప్రోత్సహిస్తున్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను మరియు చందంపేట ఎంఈఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గుడి తండాలో ఒక ఉపాధ్యాయురాలును అక్రమ డిప్యూటేషన్ల పంపించి గుడి తండలో పాఠశాల మూసివేతకు కారణమైన ఎంఈఓ డిప్యూటేషన్ ఇవ్వాలంటే ఆ పాఠశాలలో విద్యార్థులు లేకపోతే ఆ కాంప్లెక్స్ పరిధిలో గాని మండల పరిధిలో గాని డిప్యూటేషన్ ఇవ్వాలి కానీ విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బులకు ఆశపడి ఇక్కడ ఉపాధ్యాయురాలిని మిర్యాలగూడ అవంతిపురం పాఠశాలకు డిప్యూటేషన్ ఇవ్వడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి వీరి పైన సమగ్ర విచారణ జరిపించాలని మండల విద్యాధికారిగా ఒక గిరిజన అధికారి ఉంటే గిరిజన విద్యార్థుల బతుకులు బాగుపడతాయని ఆలోచిస్తున్న గిరిజన విద్యార్థుల పట్ల శాపంలా మారిన మండల విద్యాధికారి ఎంఈఓ ను సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు లక్ష్మణ్ నాయక్, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రేష్టం

### చిన్నారులకు అన్నప్రాసన ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వసంత



నాంపల్లి మర్చి 15 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని దామెర గ్రామంలోనీ రెండు అంగన్వాడి కేంద్రంలలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి నిత్యజీవితంలో వాడుకోవాలన్నారు. చిరుధాన్యాలలో ఐరన్, ఫైబర్,పోషకాలు ఎక్కువ కలిగి ఉంటాయని అవగాహన కల్పించారు. చంటి పిల్లల పోషణ పద్ధతులు పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టాలని ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు,6 నెలలు దాటిన తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని (2) సంవత్సరాల పిల్లల వరకు తల్లిపాలు కొనసాగించాలని అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తల్లోజు యాదమ్మ, పోలగోని భాగ్యమ్మ, ఆయాలు గర్భవతుల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చింతపల్లి మార్చి 15(జనంసాక్షి)
చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి శ్రీనివాస్ ఫంక్షనల్ ని శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సన్మానించారు .ఈ కార్యక్రమానికి.. మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు .

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి మార్చి 15 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చేన్నమనేనిపల్లి గ్రామ శివారులో శుక్రవారం అక్రమంగా మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకలోడుతొ వస్తున్న రెండు ట్రాక్టర్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఇసుక అవసరమైతే ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని లేదా తహసిల్దార్ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులకు పోలీసు వారి తరఫున హెచ్చరిక ఏమనగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఇసుక ట్రాక్టర్లతో పాటు యజమానులపై కూడా కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు .



## కరెంట్ షాక్‌తో మహిళ మృతి



చిలుకూరు,మార్చి15(జనం సాక్షి):
వేకువజామున ఇంట్లో బట్టలు ఆరవేస్తుండగా దండెం తీగకు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన శుక్రవారం చిలుకూరు మండలం నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల వివరాలు తెలిపిన కథనం ప్రకారం నారాయణపురం గ్రామానికి చెందిన కొండా గోవర్ధన ప్రవళిక శుక్రవారం ఉదయం తన ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేస్తుండగా దండెం తీగకు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ పాస్ అవడంతో దండెం తీగతో సహా వెల్లికిలా క్రింద పడ్డారు. గమనించిన ఆమె భర్త, మామ రక్షించే క్రమంలో వారికి షాక్ తగలడంతో కాసేపటికి తేరుకోని మెయిన్ ఆఫ్ చేశారు. ఆమె భర్త హుటాహుటిన ఆటోలో కోదాడలోని దావఖానకు తీసుకువెళ్లగా డాక్టర్ పరిశీలించి చనిపోయిందని ధ్రువీకరించారు. మృతురాలుకి పిల్లలు లేరు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్‌లు పంపిణీ



రఘునాధపాలెం,మార్చ్15(జనంసాక్షి)

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ లు పంపిణీ చేసిన శ్రీ సివి రామన్ జూనియర్ కళాశాల ఖమ్మం వారు చింతకాని జెడ్.పి.ఎస్.ఎస్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు సివి రామన్ జూనియర్ కళాశాల అధ్యాపకులు రాంబాబు , కామేశ్వరరావు లు పరీక్షా కిట్ ను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కామర్స్ అధ్యాపకులు రాంబాబు మాట్లాడుతూ ఈనెల మార్చి18 నుంచి జరిగే పదో తరగతి ఎగ్జామ్ లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు . అదేవిధంగా జిపిఏ లో వచ్చిన 8 పాయింట్స్ కన్న ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు సివి రామన్ కళాశాలలో డి.ఆర్.డి.ఏ పథకం కింద ఫ్రీ సీటు పొందవచ్చు అని చెప్పారు . ఖమ్మంలోని సివి రామన్ జూనియర్ కళాశాల మంచి నాణ్యతతో కూడిన విద్యుతోపాటు క్రమశిక్షణ నేర్పించబడును అని అన్నారు . అలాగే బోటనీ కామేశ్వరరావు మాట్లాడుతూ మంచి ప్రణాళిక బద్ధమైన షెడ్యూల్స్ వేసుకొని ఒత్తిడి లేని విద్యను మరియు మధ్య తరగతి పిల్లలకు అందుబాటులో ఉండే ఫీజులు ఉంటాయని చెప్పినారు . వారితో పాటు స్కూలు హెచ్ఎం స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

## ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



ఖమ్మంటౌన్,మార్చ్15(జనంసాక్షి): ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో శుక్రవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆటో డ్రైవర్లు, సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయాన్ని నియంత్రించేందుకు దృష్టి పెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్ మరియు బస్టాండ్, వైరా రోడ్డు ప్రాంతం నిత్యం ప్రయాణికులతో, ఆటోలతో రద్దీగా ఉంటుంది కాబట్టి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత విషయంలో అవగాహన కలిగి ఉండాలని,మద్యం తాగి వాహనాలు నడుపొద్దని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే ఆకతాయిలపై చర్యలు తప్పవని తెలిపారు. "మీ ఆటోలో కూర్చున్న ప్రయాణీకులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందనే విషయాన్ని గ్రహించి ఆటోలు క్రమపద్ధతిలో నడుపుకోవాని సూచించారు. డ్రైవర్లందరూ తప్పనిసరిగా యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్స్‌లు, వారి వాహనాలకు RC కలిగి ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో నగరంలో పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన పలు ప్రమాదాల సంఘటనల్లో ఆటోలు కారణంగా మారుతున్నాయని, ఇలాంటి సంఘటలనకు దూరంగా ఉంటూ... తమ ప్రయాణాలు సాఫీగా సాగించుకోవాలని పెర్కొన్నారు నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రమాదాల భారీన పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, వెంకన్న, ఆర్ఎస్సై సాగర్ పాల్గొన్నారు.



# మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రామదాస్ శ్రీనివాస్

మర్రిగూడ, మార్చి 15, జనంసాక్షి:

మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రామదాస్ శ్రీనివాస్ కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియామక పత్రం ఇవ్వడం జరిగింది. రామదాస్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను చేసిన పనితనాన్ని గుర్తించి నాకు మరలా రెండోసారి అధ్యక్ష పదవి కట్టబెట్టడం జరిగింది, కార్యక్రమములో మర్రిగూడ మండల మాజీ జడ్పిటిసి మేతర్ యాదయ్య రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ రవీందర్ రావు, లెంకలపల్లి ఎంపీటీసీ శ్రీశైలం. నాంపురం మాజీ సర్పంచ్ కంచుకుంట్ల సంపత్. మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకట పేట బాలయ్య. కల్లెం జైపాల్ రెడ్డి, జమ్ముల వెంకటేష్ గౌడ్మాధగోని శ్రీనివాస్ గౌడ్ మేతరి శంకర్ వనపర్తి యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, .జైపాల్ రెడ్డి నక్క తిరుపతయ్య. రావుల రాములు. మాధగోని శ్రీనివాస్ గౌడ్, మేతరి శంకర్ వనపర్తి యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రత్యేక అధికారులు గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించాలి



తుంగతుర్తి మార్చి 15 (జనంసాక్షి): ప్రత్యేక అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వేసవి వస్తున్న దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆమె అన్నారు. వేసవి ఎండలు తీవ్రం అవుతున్న దృశ్య గ్రామాల్లో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సూర్యపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. ఈ మేరకు గ్రామాల్లో పారిశుద్ధ్యం త్రాగునీరు విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సర్పంచ్ల పదవీకాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలను సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.సర్వసభ్య సమావేశానికి హాజరుకాని గ్రామ ప్రత్యేక అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీవో శేషు కుమార్, తహసిల్దార్ రమణారెడ్డి,ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్,మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ,పంచాయతీరాజ్ ఏఈ రాంబాబు,వెటర్నరీ డాక్టర్లు నరేష్, మమత,మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి, వివిధ శాఖల అధికారులు మండల పరిధిలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పనిభారం తగ్గించాలి.. వేధింపులు ఆపాలి

## ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ను పునరుద్ధరించాలి

## ఎంప్లాయీస్ యూనియన్ నేత బాబు

ఖమ్మంటౌన్,మార్చ్15(జనంసాక్షి)

ఆర్టీసీ కార్మికులపై విపరీతమైన పనిభారం పడుతుందని విధుల నిర్వహణ కత్తిమీద సాములా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పనిభారాన్ని తగ్గించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాబు తెలిపారు. యాజమాన్యం వేధింపులు కూడా కార్మికులపై పెరిగాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు.. నిరంకుశంగా నియంతలా వ్యవహరించిన కేసిఆర్ ప్రభుత్వం ట్రేడయూనియన్లను రద్దుచేసిందని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లను పునరుద్దరించాలని డిమాండ్చేశారు. 100 రోజుల్లో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఆర్టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ మాత్రం పూర్తికాలేదన్నారు. 2023లోనే విలీన ప్రక్రియ ప్రారంభించిన అపాయింట్మెంట్ డేట్ను ప్రకటించలేదని, ట్రేజరీ ద్వారా వేతనాలు చెల్లించబడటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తక్షణం అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని బాబు కోరారు. 2017 వేతన సవరణను ట్రేడ్ యూనియన్ లేకుండా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించినబాబు 21 శాతం ఫిట్మెంట్ ప్రకటిచడం వలన ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారనిబాబు తెలిపారు. ఆర్టీసీ కారిక్మకులకు 21 శాతం పెరిగిన తరువాత వేలకు వేలు పెరిగాయని ప్రచారం జరుగుతుందని కాని స్వల్పంగానే వేతనాలు పెరిగాయని హెచ్.ఆర్.ఎ. తగ్గితే మళ్ళీ తగ్గుతాయన్నారు. 9 డి.ఎల బకాయిలున్నాయని వాటిని వెంటనే చెల్లించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియనోపోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సహిత చట్టంతో డ్రైవర్లు పనిచేయలేని పరిస్థితి ఉందని ఆ చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీస్ ప్రయాణీకులు పెరిగారని అందుకు తగ్గట్లు సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు.ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 3వ రాష్ట్రమహాసభలు ఖమ్మంలో ఈనెల 16,17 తేదీలలో ఖమ్మంలోని టి.ఎన్.జి.ఓస్ ఫంక్షన్ హాల్లో జరుగనున్నాయని బాబు తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిపోలకు, రీజియన్లకు ప్రాతినిధ్యం వహిస్తూ 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని ఈమహాసభలలో ఆర్టీసీ కార్మికుల సమస్యను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు బాబు తెలిపారు. మీడియా సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వెంకటగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. వెంకన్న, రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, ఎ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, యూనియన్ నాయకులు బుచ్చిబాబు, బి.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యువతి మిస్సింగ్ పై కేసు నమోదు

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మార్చి 15 (జనంసాక్షి )



ఫోటో రైట్ అప్ 02 తుర్కపల్లి అదృశ్యమైన యువతి ఫోటో

యువతి మిస్సింగ్ పై కేసు నమోదు అయిన సంఘటన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ గ్రామానికి చెందిన జూపల్లి భబిత( 19) భువనగిరి నవభారత్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నది. ఆమెకు ఈనెల 17వ తేదీన పెళ్లి కుదిరింది. అయితే ఆమెకు ఇష్టంలేని పెండ్లి తల్లిదండ్రులు చేస్తున్నారని తీవ్ర మనస్థాపం చెంది 14వ తేదీ నాడు మధ్యాహ్నం తన స్నేహితురాలికి పెళ్లి పత్రిక ఇచ్చి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అమ్మాయి తల్లిదండ్రులు వారి బంధువుల ఇండ్లలో, స్నేహితురాళ్ల వద్ద చుట్టుపక్కల ఏరియాలో వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు. అమ్మాయి తండ్రి జూపల్లి బాలయ్య శుక్రవారం ఫిర్యాదు మేరకు తుర్కపల్లి ఎస్ హెచ్ ఓ తక్యుద్దీన్ కేసు నమోదు చేసుకున్నారు అమ్మాయి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## కాంగ్రెస్ మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా కత్తి రవీందర్ రెడ్డి

నాంపల్లి మార్చి 15 (జనంసాక్షి)



మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా కత్తి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం మాల్ బిజ్వాల జగన్నాథం గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్వహించి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కత్తి రవీందర్ రెడ్డిని ఎంపిక చేసి వారికి ప్రశాంత పత్రాన్ని అందజేశారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ మండల బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఎర్రెడ్ల శ్రీనివాస్ రెడ్డి, పూల వెంకటయ్య లకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, పానుగంటి వెంకన్న, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, కోరే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

కల్లూరు మార్చి 15 (జనంసాక్షి)



మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండి వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సమక్షంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పలు కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారిని సాదరంగా ఆహ్వానించి ,కాంగ్రెస్ కండువా కప్పి అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన, వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఆరు గ్యారెంటీల హామీ ఆకర్షించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కోసమే పని చేస్తున్న బండి వీరబాబును, ఆయన పనితీరును ప్రశంసించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని, ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండదండలుగా ఉండి కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించడంలో సహకరించాలని తెలిపారు. పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపారు. మర్లపాడు గ్రామానికి చెందిన గర్నపూడి కన్నయ్య, నెలకుర్తి కృష్ణయ్య,గర్నపూడి కృపారావు, గర్నపూడి కృష్ణ, మోదుగు బోర్రయ్య, గర్నపూడి దావీదు, గర్నపూడి వెంకయ్య తదితరులు ఉన్నారు.



## కమ్మ కార్పొరేషన్ పట్ల హర్షం..

మధిర ఆర్సి, మార్చి15 (జనంసాక్షి )

కమ్మ కార్పొరేషన్ ప్రకటించినందుకు మధిర కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మరియు కుటుంబక శ్రీకృష్ణ ప్రసాదులు కేక్ కట్ చేసి అభినందనలు తెలిపినారు.ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ప్రకటించినందున మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన కమ్మ సంఘం ఆచార్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్పొరేషన్ వలన కమ్మ కులానికి చెందిన విద్యార్థులకు, యువకులకు, మహిళలకు పెద్ద ఎత్తున లాభం చేకూరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘానికి చెందిన పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు : చేయటాన్ని స్వాగతిస్తున్నాం

కల్లూరు మార్చి 15(జనం సాక్షి)



శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 16 కులాల కార్పొరేషన్ లలో బీసీ కులాలకు 8 కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం శుభ పరిణామం అన్నారు. 130 పైగా ఉన్న బీసీ కులాలకు కేవలం 8 కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం వల్ల బీసీలకు కొంతమేరకుప్రయోజనమే కలుగుతుందని అన్నారు.జనాభా ప్రాతిపదికన 85 పైగా కార్పొరేషన్లు రావాలని ఇప్పుడే అన్ని బీసీ కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అలా కాని పక్షంలో బీసీలు ఎప్పుడూ జండా మోసే కార్యకర్తలుగా మిగిలి పోకూడదని రాజకీయంగా, సామాజికంగా ,ఆర్థికంగా ప్రగతి సాధించాలని పిలుపునిచ్చారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బీసీ సంఘం సంపూర్ణ మద్దతు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిందని సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని స్థాయిల్లో బీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేశారని కాబట్టి వారికి రాజకీయాల్లో భవిష్యత్తులో మంచి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బీసీ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ బీసీలు ఉద్యోగాల్లో ఉపాధిలో చదువుల్లో ముందు ఎదగాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, బీసీ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు రమేష్ ,సత్తుపల్లి నియోజకవర్గం బిసి నాయకులు దుసా వెంకటేశ్వర్లు, రంగారావు, మల్లెల్లి శ్రీను, సత్యనారాయణ , మల్లెల్లి నరసింహారావు బొడ్డు కృష్ణ మోడేపల్లి వెంకటాచారి,పరిమి భరత్, పాల్గొన్నారు.

# ఒత్తిడిని ఓడిస్తే మీరే విజేత

**పరీక్షల వేళల్లో కంటి నిండా నిద్ర..**

**పోషకాహారం తీసుకోవాలి ..**

**కొద్దిపాటి చిట్కాలతో పరీక్షల ఒత్తిడిని జయించే అవకాశం..**

**ప్రముఖ సైకాలజిస్ట్ ఎంయస్ అహ్మద్..**

ఖమ్మంజిల్లా బ్యూరో,మార్చ్15(జనంసాక్షి)



విద్యార్థిలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సమాజానికి మంచి పౌరుడిని అందించి, జాతి సంపదను సమున్నతంగా పెంచడానికి ఉపయోగపడే అద్భుతమైన నిచ్చెనలే పరీక్షలు. విద్యార్థి సంవత్సం మంతా చదువుకున్న చదువుకు ఫలితంగా మార్కులనే ధాన్యరాసులు మెమో రూపంలో అందుతాయి. ఈ నేపథ్యంలో ప్రతి విద్యార్థి పరీక్షల సమయంలో సానుకూల దృక్పదాన్ని అలవర్చుకోవాలి. పరీక్షలు అనే భయం పక్కన పెట్టి నిర్దేశించుకున్న సమయం ప్రకారం చదువుకోవాలి. పరీక్షలు ముగిసే వరకు ఆరోగ్యంపై దృష్టి పెట్టి సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. ఎండల తీవ్రత పెరగడంతో పరిశుద్ధమైన నీటిని తాగుతూ ఉండాలి. నిరంతరాయంగా చదవకుండ ప్రతి 40 నిమిషాలకు ఒకసారి 5 నిమిషాలు బ్రేక్ తీసుకోవాలని ఖమ్మం నగర ప్రముఖ సైకాలజిస్ట్ ఎమ్మెస్ అహ్మద్ సూచిస్తున్నారు. సానుకూల దృక్పథం, విద్యార్థి మెదడు ఇంకా శరీరం చురుగ్గా పని చేయాలంటే పోష్టికాహారం అవసరం. తాజా పండ్లు కూరగాయలు ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని ఎంచుకోవాలి. విజయం అనేది కేవలం చదువు మీదనే కాకుండా ఆహారం నిద్ర, విశ్రాంతి, సానుకూల దృక్పథం లాంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. సులభంగా జీర్ణం కానీ ఆహారం ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయాలు, ఐస్ క్రీమ్ లాంటి వాటికి దూరంగా ఉండాలి. స్మార్ట్ ఫోన్, టీవీ, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లకు దూరంగా ఉండాలి. సాధ్యమైనంత తక్కువ సమయం స్క్రీన్ టైంకు వెచ్చించాలి. మానసిక స్థితిని స్థిరంగా ఉంచుకోవడానికి సరైన నిద్ర, వ్యాయామం, ధ్యానం వంటి వాటిని ఆచరించాలి. సంగీతం వినడం మిత్రులతో పరిమితమైన సమయం గడపడం మంచిదే. పరీక్షలు అయ్యేవరకు పునఃశ్చరణ మంత్రం చాలా ఉపయోగపడు తుంది. విషయాలను బట్టి పట్టకుండా అర్థం చేసుకోని చదివితే బాగా గుర్తుంటాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరీక్షల వేళ అధిక సమయం కేటాయించి విద్యార్థులలో ధైర్యం నింపాలి. విద్యార్థులను ఇతరులతో పోల్చకూడదు.పరీక్ష సమయంలో ఏడు గంటలు కచ్చితంగా నిద్రపోవాలి. పదో తరగతి పరీక్షలు రాయ బోతున్న విద్యార్థులు మనస్సు ప్రశాంతంగా ఉండేటట్లు చూసుకోవాలి. పరీక్షలు ముగిసే వరకు అనవసరమైన విషయాల జోలికి వెళ్ళకూడదు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు ప్రశాంతమైన వాతావరణం ఉండేటట్లు చూసుకోవాలి. కనీసం 7 గంటల నిద్రపోవాలి. పరీక్షకు గంట ముందుగానే చదవడం మానేసి పరీక్షకు హాజరవ్వాలి. ప్రతిరోజు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలి.

## రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మృతి

తుంగతుర్తి మార్చి 15 (జనం సాక్షి)



రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మృతిచెందగా అతడి భార్య చంద్రకళ కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని బండ రామారం స్టేజి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గుమ్మడవెల్లి జనార్ధన్(70) తన భార్య చంద్రకళతో కలిసి ద్విచక్ర వాహనంపై తుంగతుర్తి కి వచ్చి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా బండ రామారం స్టేజి వద్ద ఎదురుగా అతివేగంతో అజాగ్రత్తగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బైక్ పై ఉన్న గుమ్మడవెల్లి జనార్దన్ దంపతులు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు వారిని సూర్యాపేటకు తరలించి చికిత్స చేస్తుండగా జనార్ధన్ మరణించారు అతడు భార్య చంద్రకళ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది మృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నిత్య అభ్యసనం నిరంతర పరిశోధనతోనే రాణింపు -సూర్యాపేట డీఎస్పీ రవి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
నిత్య అభ్యసనం, నిరంతర పరిశోధనతోనే విద్యారంగంలో రాణించి అగ్ర శిఖరాలకు చేరుకోవచ్చని, జర్నలిజం రంగంలో నానాటికి వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులు కూడా అప్డేట్ అయితేనే మీడియా రంగంలో మరింతగా గుర్తింపు వస్తుందని సూర్యాపేట డీఎస్పీ గొల్లూరి రవి అన్నారు. ఇటీవల జర్నలిజం లో పిహెచ్డీ పట్టా తో పాటు డాక్టరేట్ సాధించి గోల్డ్ మెడల్ ను రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా అందుకున్న సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ బంటు కృష్ణను డీఎస్పీ రవికుమార్, షీ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్, సూర్యాపేట జడ్పిటిసి జీడి భిక్షం, జర్నలిస్టులు నవిలే బద్రీనాథ్, శంకర్ పాషా రాజశేఖర్, హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద వెంకన్న శుక్రవారం ఘనంగా విడివిడిగా సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తూనే విద్యారంగంలో కూడా అగ్ర శిఖరమైన గోల్డ్ మెడల్ ని కూడా సాధించడం బంటు కృష్ణ నిరంతర శ్రమకు, కృషికి నిదర్శనమని అన్నారు. విద్యారంగం, మీడియా రంగంలో అకుంఠిత దీక్ష, మొక్కవోని ధైర్యంతో ప్రతిభను చాటుకొని సూర్యాపేట పేరును రాష్ట్రంలోనే ప్రముఖంగా వినిపించేలా చేయడం, తను సాధించిన ఇంత గొప్ప ఘనతను కన్న తల్లిదండ్రులకు, ప్రపంచ మేధావిగా కొనియాడబడిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు అంకిత ఇవ్వడం బంటు కృష్ణలోని మానవత్వానికి, విజ్ఞాన తత్వానికి రోల్ మోడల్ గా చెప్పుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండ్లె కృష్ణయ్య, అజయ్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, జహీర్, యగ్గే శంకర్, మామిడి శ్రవణ్, సైదులు గౌడ్, ఉయ్యాల నరసయ్య, వెంకన్న, పాష, సతీష్, బాచి, దుర్గం బాలు, కలుకూరి విజయ్, షీ టీం జాఫర్, ఎల్లారెడ్డి, శివరాం తదితరులు పాల్గొన్నారు.



## భరత్ విద్యా సంస్థలలో,10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక సరస్వతి పూజ

మధిర ఆర్సి,మార్చ్15(జనంసాక్షి)
ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో శుక్రవారం విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల కరస్పాండెంట్,మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,18వ తేదీ నుండి ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని ఆశీర్వదించి విద్యార్థులకు హాల్ టికెట్లని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, నాగరాజు, అజీమ్, పాషా, గణేష్, రమేష్, హెప్సిభా, శశికళ, రాజేశ్వరి,పద్మ,రాజ్యలక్ష్మి,స్వాతి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్ కుమార్



పెన్ పహాడ్,మార్చి 15 (జనంసాక్షి) :
మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలోని పశు వైద్యశాలలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ సామూహిక టీకాల కార్యక్రమాన్ని ఇంచార్జి పశువైద్యాధికారి డాక్టర్ యర్రంశెట్టి కిరణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో3123 ఆవులకు, 10450 గేదెలకు రెండు బృందాలుగా ఏర్పడి 15 నుండి ఏప్రిల్ 14 వ తారీకు వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పశువుల గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ఉంటుందని , ఈ వైరస్ వల్ల ప్రాణా హామీ ఉంటుంది గనుక ముందస్తుగా పశువులకు ప్రభుత్వ ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పశువులకు వేయించాలన్నారు . టీకాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని రైతులు పశువులను టీకాకు తీసుకొచ్చేటప్పుడు ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు తీసుకొని రావాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో అందించనున్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో జె వివో, స్వరూప్, వి ఎల్ వో శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు వెంకన్న, నరేష్, సిబ్బంది జుబేద్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు...

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గ్రమశాక అధ్యక్షులు సోమల్ల వెంకటేష్



యాదాద్రి జిల్లా తుర్కపల్లి మార్చి 15 (జనంసాక్షి) :
తుర్కపల్లి మండల కేంద్రం లోని 8వ వార్డు లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య నిధులతో సిసి రోడ్డు పనులను శుక్రవారం రోజున గ్రమశాక అధ్యక్షులు సోమల్ల వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామ అభివృద్ధికి సహకరిస్తు ప్రజల అందరికి అన్ని వేళల అందుబాటులో ఉంటున్న ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాముల రాజు గౌడ్, బొల్లారం రంజిత్, కసర బోయిన సాయిలు, గడ్డమీద యాదగిరి, పసుల సత్యనారాయణ, పిట్టల మహేష్ వెంకటస్వామి,బొల్లారం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

### ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు: కొదుమూరి మధుసూదన్ రావు

ఖమ్మంటౌన్, మార్చి15(జనంసాక్షి)
పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కొరకు అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సభ్యులందరూ రుణపడి ఉంటారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది ఆర్య వైశ్యులు పేద, మధ్యతరగతి జీవితాలను గడువుతున్నారని, వారి సంక్షేమ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు. అదేవిధంగా కార్పొరేషన్ విధివిధానాలు కూడా ప్రకటించి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ సేవాదళ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమ సత్యనారాయణ, జిల్లా నాయకులు నల్లాల విశ్వేశ్వరావు, డోగిపర్తి నగేష్ కుమార్, మేళ్లచెర్వు హనుమంతరావు, టిఎస్ చక్రవర్తి, కొదుమూరి ఉమేష్, కొదుమూరి భద్రయ్య, మేళ్లచెర్వు కేశవరావు, వెచ్చ చలపతిరావు, ఆకుల శ్రీను, ఎ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు సర్వే నిర్వహించము



నాంపల్లి మర్చి 15(జనంసాక్షి):
గత రెండు సంవత్సరాల క్రితం నిర్వహించిన లెప్రసీ సర్వేకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇచ్చేంతవరకు లెప్రసీ సర్వే నిర్వహించమని,పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇశ్రాతు కు తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశ వర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వే కు సంబంధించిన బిల్లులు ఇంతవరకు అతిగతి లేవని మరల లెప్రసీ సర్వే చేయమని అది ఉదయం 6 గంటలకే చేయమని చెప్పడం ఆశా వర్కర్ల శ్రమను దోపిడికి గురి చేయడమేనని అన్నారు. ఇచ్చేదే అతి తక్కువ పారితోషకాలు వాటికి తోడు పెండింగ్లు పెట్టడం సరైనది కాదని జిల్లాలో పెండింగ్లో ఉన్న లెప్రసీ సర్వే బిల్లులను విడుదల చేయాలని కోరారు. పరీక్షల సమయం అయినందున, ఆశ వర్కర్లు అందరూ మహిళలు కావడం, సర్వే సమయాన్ని మార్చాలని, కావలసిన పరికరాలను ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి మెగావత్ సునీత, సిహెచ్ సైదమ్మ కే.రేణుక, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులను ప్రోత్సహించాలి - మాజీ మంత్రి ఆర్డీఆర్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సమాజంలో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రానికి చెందిన ములకలపల్లి నందిని చుక్కారామయ్య టాలెంట్ టెస్టులో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించడంతో శుక్రవారం అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికంలో ఉండి ఎంతో మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని అన్నారు.ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఏడుకొండలు ప్రతిభావంతురాలైన నందినిని ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, నాయకులు గండూరి రమేష్, వెన్న మధుకర్ రెడ్డి, చెంచల శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు బహూకరణ

**-10 తరగతి ఉత్తీర్ణతతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు**




హుజుర్ నగర్, మార్చి 15 (జనంసాక్షి ): పట్టణంలోని ఎన్.ఎస్.పి హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్ ఇతర వస్తువులను అందించడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, 10 సంవత్సరాలు ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్ప కానుక మన విజయమేనని వారు అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు ఆ తల్లిదండ్రుల ముఖంలో కనిపించే ఆనందానికి అవధులు ఉండవని, పాఠాలు బోధించిన టీచర్లకు, అష్ట కష్టాలు పడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు వచ్చేలా మీరందరు కృషి చేయాలనీ, అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి, మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలోనైనా రాణించడానికి చదివే ప్రాధాన్యమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలన్నారు. విద్యార్థులకు భవిష్యత్ లో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత తోనే విద్యార్థినీ, విద్యార్థులకు మంచి భవిష్యత్తుని సూచిస్తుందని, విద్యార్థులకు ఈ ఎగ్జామ్స్ ఫలితాలే తొలిమెట్టని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి రవీందర్ సార్ అన్నారు. పదవతరగతి బ్యాచ్ లో 9.8 జి.పి.ఏ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి 2వేల రూపాయలను అందిస్తానని తేలుకుంట్ల శ్రీనివాస్ వాసవి ట్రేడర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ చైర్మన్ పినపారాళ్ల వంశీ, సభ్యులు పారా.సాయి, శివశంకర్, కాశీ విశ్వనాథ్, భవిత స్కూల్ ప్రిన్సిపాల్ చీకురి రాజేష్, గంజి శివ, రాంబాబు, దగ్గుపాటి రమేష్, ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులుఎన్.ఎస్.పి రాధదుర్గ, వేముల శ్రీనివాస్, సైదులు(సి.ఆర్.పి), బేబీరాణి, అన్నపూర్ణ, వెంకటేశ్వరరావు, పతంజలి శాస్త్రి, సైదా, షమి, సరిత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన - మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చనరవి**



హుజూర్ నగర్, మార్చి 15 (జనంసాక్షి): హుజూర్ నగర్ మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చనరవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు చైర్మన్ కౌన్సిల్ పాలకవర్గంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి సహకారంతో మున్సిపాలిటీనీ అన్నీ విధాలుగా అభివృధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి, కౌన్సిలర్ లు కొమ్ము శ్రీను, జక్కుల శంబయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, మంగమ్మ వీరారెడ్డి, రాంగోపి, వరలక్ష్మి నాగరాజు, సౌజన్య ధనంజయ్, జైలు ధనమ్మ, ఫణిరాంరెడ్డి, సరిత వీరారెడ్డి, రాజా నాయక్, త్రివేణి వెంకటేష్, కోటా లక్ష్మీనరసింహారావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఉపేంద్ర సైదులు, మంజుల హరిబాబు, దొంతగాని పద్మ, గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, గుంజ భవాని, యరగాని గురవయ్య, అమరబోయిన గంగరాజు లు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్

**-సూర్యాపేట షీ టీం ఎస్ఐ ప్రవీణ్ కుమార్**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):మహిళలపై వేధింపులు అరికట్టడానికి, వారి భద్రత కోసం షీ టీమ్ పనిచేస్తుందని, వేధింపులకు గురవుతున్న మహిళలు నేరుగా షీ టీం 87126 86056 నెంబర్ కు మెసేజ్, వాట్సాప్ ద్వారా కూడా సమాచారం పంపవచ్చని సూర్యాపేట షీ టీం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. షీ టీమ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వేధింపుల విషయాల్లో తమకు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలో షీ టీం సిబ్బంది కళాజాత సిబ్బంది సమావేశాలు నిర్వహించి మహిళలకు చట్టపరంగా ఉన్న హక్కులను తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమ సిబ్బంది నిత్యం సివిల్ డ్రెస్ లలో ఉండి పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, ఇతర రద్దీ ప్రాంతాలలో నిఘా ఉంచి కెమెరాల ద్వారా సంఘటనలను చిత్రీకరించి, అందుకు బాధ్యులైన వారిని, వారి కుటుంబ సభ్యులను కూడా షీ టీం కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఆయా వ్యక్తుల ప్రవర్తనలో మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. వేధింపులకు గురవుతున్న మహిళలు సమాచారం అందిస్తే వారు ఉన్న ప్రాంతానికే వెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నామని చెప్పారు. పలు విద్యాసంస్థల ప్రాంతాలలో ఆకతాయిలు న్యూసెన్స్ సృష్టిస్తూ ప్రాబ్లమ్స్ క్రియేట్ చేస్తున్నారని, అలాంటి ప్రాంతాల్లో రెగ్యులర్ గా నిఘా పెడుతున్నామని వెల్లడించారు. మహిళలు ఆరోగ్యపరంగా భద్రతాపరంగా స్వేచ్ఛాయుతంగా జీవించే వాతావరణం కల్పించడానికి తాము చట్టపరంగా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వేధింపులకు గురవుతున్న మహిళలు షీ టీంకు ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురకంటి ఎల్లారెడ్డి, జాఫర్, శివరాం, సాయి జ్యోతి పాల్గొన్నారు.



## స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్, పొంగులేటిలను కలిసిన మోతిలాల్



పాలక వీడు (జనంసాక్షి): 33.83 కోట్లతో నిర్మించనున్న పాలకవీడు మండలం బెట్టే తండా ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రులు కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులకు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో స్పీకర్, మంత్రుల చాంబర్లలో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి మారుమూల గిరిజన ప్రాంతానికి విచ్చేసి రైతుల చిరకాల వాంఛ నెరవేర్చిన మంత్రులకు, శాసనసభ స్పీకర్ లకు కృతజ్ఞతలు తెలిపి శాలువాలు కప్పి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డిసిసి శంకర్ నాయక్,పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, పాలకవీడు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వి సుబ్బారావు,కొణతం చిన వెంకటరెడ్డి,నేరేడుచర్ల పట్టణ కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్ రెడ్డి నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వెలుగులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎంపీపీ గూడెపు శ్రీనివాసు**



హుజూర్ నగర్, మార్చి 15 (జనంసాక్షి) : గ్రామాల్లోని ప్రజలకు విద్యుత్ వెలుగులు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని హుజూర్ నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాసు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించి మాట్లాడుతూ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్ నగర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రాంప్రసాద్ గౌడ్, బూరుగడ్డ మాచవరం గ్రామ శాఖ అధ్యక్షులు యరగాని బిక్షం, గడ్డం నాగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు యరగాని నరసింహారావు , బత్తిని వీరబాబు, యరగాని సైదులు, కట్టబోయిన గోవిందు, రాగం నాగయ్య, చిమట సైదులు, మేకపోతుల నరసింహారావు, పెండం మట్టపల్లి, ప్రార్థన బోయిన మల్లయ్య, ప్రార్థనబోయిన గంగయ్య, కందుకూరి నరసింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరామ్ 90వ జయంతి వేడుకలు..



చింతపల్లి మార్చి 15(జనంసాక్షి): బహుజన రాజ్యాధికార సాధకులు, సామాజిక శాస్త్రవేత్త , బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 90వ జయంతి కార్యక్రమం చింతపల్లి మండల కేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం తీసుకువచ్చి ఒక సాధారణ మహిళ అయినా బెహన్జి కుమారి మాయావతి గారిని ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షిరం ఎలాంటి పదవులు ఆశించకుండా ఆయన అనునిత్యం దేశంలోని బహుజనుల గురించి ఆలోచించి వాళ్లకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పనిచేశారు ఈ కార్యక్రమంలో లాలు ,శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా కాన్షిరాం జయంతి



నేరేడుచర్ల (జనంసాక్షి) : నేరేడుచర్ల పట్టణంలోని సహృదయ వృద్ధాశ్రమంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరాం జయంతిని శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 25 మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి రాపోలు నవీన్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి, నాయకులు కర్రీ సతీష్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యడవెల్లి కృష్ణవేణి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు, తక్కెళ్ల నాగార్జున, పెదపంగ ఉపేందర్, సతీష్, నందిపాటి ప్రతాప్, సహృదయ వృద్ధాశ్రమము నిర్వాహకురాలు సావిత్రమ్మ, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ రెడ్డి జీవితం ఆదర్శనీయం



సూర్యాపేట (ప్రతినిధి (జనంసాక్షి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితం ఆదర్శనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం భీమిరెడ్డి నరసింహారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం బిఎన్ రెడ్డి చేసిన కృషి మరువలేవన్నారు. మూడుసార్లు ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నీతి నిజాయితీలతో పని చేశారని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బిఎన్ అని కొనియాడారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ పనులుప్రారంభించాలని బిఎన్ చేసిన పోరాటం మూలంగా నేడు తుంగతుర్తి,సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలలో లక్షలాది ఎకరాలలో వరి పంట సాగు అవుతుందన్నారు. బిఎన్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లపల్లి నరసింహారావు, ఎల్గూరి గోవింద్, కొప్పుల రజిత, మిట్ట గనుపు ల ముత్యాలు, చిన్న పంగ నరసయ్య, రాంబాబు, రణపంగా కృష్ణ, మడ్డి అంజిబాబు, ఏనుగుల వీరాంజనేయులు, షేక్ సైదా, గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన వరి పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): వర్షాభావ పరిస్థితుల మూలంగా ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ రబీ సీజన్ లో నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద, ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద వరి సాగు చేసిన పొలాలకు నీరు లేక ఎండిపోతున్నాయని అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు ఎండిపోవడంతో నీళ్లు రాక సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు, ఎస్సారెస్పీ ప్రాజెక్టు కింద రైతులు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి బోర్లు బావులు తీసుకున్న నీళ్లు రాక వేసిన వరి పంట ఎండిపోయాయని అన్నారు. రైతాంగం ఒక ఎకరాకు 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట వేశారని తీరా పంట చేతికి వచ్చే సమయానికి నీళ్లు లేక వరి పంటలు ఉండిపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందన్నారు. దీంతో తెచ్చిన అప్పులు పూడక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు ఎండిపోయిన పంటలపై విచారణ జరిపి ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత,నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, షేక్ సైదా, మండది రాంరెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ,ఏనుగుల వీరాంజనేయులు,కోట గోపి,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి,ధనియాకుల శ్రీకాంత్ గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ కృష్ణ, నాగటి చిన్నరాములు, కోడి ఎల్లయ్య, కిన్నెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పీడిత వర్గాల రాజ్యాధికార స్వాప్నికుడు మాన్యవార్ కాన్షీరామ్:ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు చంద్రస్వామి మాదిగ



ఆత్మకూర్ (ఎం) మార్చి 15 (జనంసాక్షి): పీడిత వర్గాల రాజ్యాధికార స్వాప్నికుడు త్యాగశీలి మాన్యవార్ కాన్షిరాం 90 వ జయంతి ఎమ్మార్పియస్ ఎంఎస్ పి ఆధ్వర్యంలో డా బీ ఆర్ అంబేద్కర్ చౌరస్తా లో కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెమెంతో మాకంత అనే నినాదం తో పీడిత వర్గాల కు రాజ్యాధికారం రుచి చూపించిన ఆమహనీయుడు చూపిన బాటలోనే ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్లలో వాటా కోసం మహజనుల రాజ్యాధికారం వైపు అడుగులేస్తున్నారని మహజనులం అందరం కలసి కాన్షీరామ్ కలలు కన్న రాజ్యాధికారం ఈ రాష్ట్రం లో ఈ దేశం లో సాధించి అట్టడుగు వర్గాలకి న్యాయం జరిగేలా ముందుకు సాగాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మోటాకొండూరు మండల ఎమ్మార్పియస్ కన్వీనర్ ఆడెపు శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కుశంగుల కుమార్ మాదిగ సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ మాదిగ గంధమల్ల నాని మాదిగ వేముల యాదగిరి మాదిగ వి ఎచ్ పి యస్ నాయకులు భువనగిరి నర్సింగ్ రావ్ ఆడెపు భిక్షపతి మాదిగ చిట్టిగళ్ల ఉప్పలయ్య మాదిగ కొంగరి భిక్షపతి మాదిగ ఆడెపు నరేష్ మాదిగ గంధమల్ల కిష్టయ్య మాదిగ గంధమల్ల రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రధ్యానోపాధ్యాయుడును , ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి..

### ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్



నల్గొండ, మార్చి 15(జనంసాక్షి): భారత్ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చందంపేట మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెల్లవారి పల్లి గ్రామం బాపన్ మోట్ తండా జగన్ నాయక్ తండాలో విద్యార్థులు 16మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ పని చేయాల్సిన ప్రధానోపాధ్యాయుడు బిజాక్ జీతాలు చేసే నెల చివరి రెండు మూడు రోజుల్లో మాత్రమే వచ్చి సంతకాలు పెట్టుకొని పోవడం జరుగుతుంది. ఇక్కడ ఒక వాలంటరీని పెట్టుకుని విద్యార్థులకు సరైన విద్యాబోధన అందించకుండా కాంప్లెక్స్ హెడ్మాస్టర్, చందంపేట మండలం ఎంఈఓ లను చేతిలో పెట్టుకొని పాఠశాలలకు రాకుండా మేనేజ్ చేసుకుంటున్న బాపట్ మెట్ జగన్ తండాలో ప్రధానోపాధ్యాయులను బిజాక్ సస్పెండ్ చేయాలనిడిమాండ్ చేశారు. ఈరోజు ఈ పాఠశాలలో 8 మంది విద్యార్థులు హాజరైనారు ఇక్కడ ప్రధానోపాధ్యాయులు బిజాక్ కానీ మరియు పెట్టిన వాలంటరీ గాని విధులకు హాజరు కాకపోవడంతో మారుమూల ప్రాంతాలలో ఉన్న గిరిజన తండాలలో విద్యార్థులు మాకు ఏ ఉపాధ్యాయుడు వచ్చి పాఠాలు చెప్తారా అంటూ ఎదురు చూస్తున్న పరిస్థితి తెల్దార్ పల్లి గ్రామం లో బాపన్ మెట్ జగన్ తండాలో విద్యార్థుల పరిస్థితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయకూడదని మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని ఉద్దేశం అన్ని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించి మారుమూల గిరిజన తండాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఆలోచిస్తుంటే ఇలాంటి బడికిరాని ప్రధానో పాధ్యాయులు బిజాక్ ను ప్రోత్సహి స్తున్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను మరియు చందంపేట ఎంఈఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గుడి తండాలో ఒక ఉపాధ్యాయురాలును అక్రమ డిప్యూటేషన్ పంపించి గుడి తండలో పాఠశాల మూసివేతకు కారణమైన ఎంఈఓ డిప్యూటేషన్ ఇవ్వాలంటే ఆ పాఠశాలలో విద్యార్థులు లేకపోతే ఆ కాంప్లెక్స్ పరిధిలో గాని మండల పరిధిలో గాని డిప్యుటేషన్ ఇవ్వాలి కానీ విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బులకు ఆశపడి ఇక్కడ ఉపాధ్యాయురాలిని మిర్యాలగూడ అవంతీపురం పాఠశాలకు డిప్యూటేషన్ ఇవ్వడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి వీరి పైన సమగ్ర విచారణ జరిపించాలని మండల విద్యాధికారిగా ఒక గిరిజన అధికారి ఉంటే గిరిజన విద్యార్థుల బతుకులు బాగుపడతాయని ఆలోచిస్తున్న గిరిజన విద్యార్థుల పట్ల శాపంలా మారిన మండల విద్యాధికారి ఎంఈఓ ను సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విడాకులు దాకా వెళ్లి ఒక్కటైన దంపతులు



తుంగతుర్తి మార్చి 15 (జనం సాక్షి) అవును వారిద్దరు భార్యాభర్తలు కొన్ని సంవత్స రాలు కలిసి కాపురం చేశారు ఫలితంగా ఇద్దరు పాపలు కూడా పుట్టారు. ఏమైందో ఏమో గాని వారి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. అవి చివరికి విడిపోయే వరకు పరిస్థితులు వచ్చాయి. కొన్ని నెలలు కోర్టుల చుట్టూ తిరిగారు. తరువాత న్యాయ వాదులు న్యాయమూర్తుల సమక్షంలో వివాదా లు మరిచిపోయి కలిసి జీవిస్తామని ఒక్కటై ఇంటికి కలిసి వెళ్ళిపోయారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్ సందర్భంగా భాగంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ విషయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల పరిధిలోని కాసర్ల పాడు గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన తూర్పు తండాకు చెందిన కే లోతు రవీందర్. లలిత 2013 సంవత్సరంలో పెద్దల సమక్షంలో వివాహం చేసుకొని సజావుగా కాపురం నిర్వహిస్తున్నారు .వీరికి ఇద్దరు పాపలు కూడా పుట్టారు. కాపురంలో ఆర్థిక సమస్యలతో చిన్న చిన్న తగాదాలు ఏర్పడి అవి పెద్దవై విడిపోయి విడివిడిగా బతుకుతున్నారు. పలుమార్లు పెద్దల సమక్షంలో మాట్లాడినప్పటికీ వీరి మధ్య సఖ్యత కుదరలేదు. దీంతో లలిత తన భర్త పై 2023 సంవత్సరంలో అర్వపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో భార్యాభర్తలు ఇరువురు కోర్టు వాయిదాలకు తిరుగుతున్నారు ఈ క్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సురేష్, న్యాయవాది కౌన్సిల్ ఫూల్ సింగ్ నాయక్ దంపతులిద్దరికీ కౌన్సిలింగ్ చేస్తూ వస్తున్నారు. దీంతో తమ ఇద్దరి పాపల కోసం కలిసి జీవించేందుకు నిర్ణయించుకున్నారు. శు క్రవారం కోర్టులో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సురేష్ సమక్షంలో తమ కేసులకు రాజీపడి ఒక్కట య్యారు. ఈ మేరకు ఒకరికొకరు మనస్ఫూర్తిగా ఇష్టపడి పూలదండలు మార్చుకున్నారు. ఈ కేసులో పిటీషనర్ తరఫున ఫూల్ సింగ్ నాయక్. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ శ్రీలత. కోర్టు సూపరింటెండెంట్ సిహెచ్. సౌమ్య. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ. లోక్ అదాలత్ మెంబర్లు బానోత్ ప్రతాప్. రాజారాం. కోర్టు సిబ్బంది ఆర్ కవిత . శ్వేత. త్రిశూల్. కృష్ణ కోర్టు పోలీస్ ఎం సురేష్. పుష్ప. అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్టు కేటాయించలేదని గగ్గోలు పెట్టే బీసీ సంఘాలు ఇప్పుడు మద్దతు ఎవరికి ఇస్తారు?

**జాజుల శ్రీనివాస్ గౌడ్ మద్దతు ఎవరికి?**

**బీసీ వాదాన్ని బతికిస్తారా లేక సమాధి చేస్తారా?**

**బీసీ సంఘాలన్నీ బూర నర్సయ్య గౌడ్ కు మద్దతిస్తాయా?**

**బీసీలను నమ్మినందుకు గెలిపిస్తారా లేక నట్టేట ముంచుతారా?**

**బీసీల వాదం రంగు తేలేది ఈ పార్లమెంట్ ఎన్నికలలోనే**



మర్రిగూడ, మార్చి 15, జనంసాక్షి:
భువనగిరి కోటపై బీసీ వాదం జెండా ఎగిరేనా! పార్టీలకు మద్దతిస్తారా లేక బీసీ వాదానికి మద్దతు ఇస్తారా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తేలనుంది, కొన్ని బీసీ సంఘాలు ఎన్నో ఏళ్లుగా చట్టసభలలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఉద్యమాలు చేస్తున్నాయి, దాదాపు మెజార్టీ ఓటు బ్యాంకు బీసీల దేనని, కుల గణన అయితే తప్ప బీసీలకు న్యాయం జరగదని గతంలో బీసీ సంఘాలు ఉద్యమాలు చేశాయి, అయితే రాజకీయ పార్టీలు మాత్రం ఆర్థికంగా ఉన్న ఉన్నత వర్గాలను మాత్రమే టికెట్లు ఇస్తూ వస్తున్నాయి, బీసీలలో ఐక్యమత్యం ఉండదని రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు ఇస్తున్నట్టు బయట కొంత వినికిడి వినిపిస్తుంది, అయితే తాజాగా భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ కు టికెట్ ఇచ్చింది, పార్లమెంటు నియోజకవర్గం లో 60 శాతం ఓటు బ్యాంకు బీసీలదే, భువనగిరి పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాలు ఉన్నాయి, ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకిరేకల్, ఆలేరు, తుంగతుర్తి జనగామ దాదాపు 17 లక్షల పైచిలుకు ఓట్లు ఉన్నాయి, ఏడు నియోజకవర్గంలో దాదాపు 6 నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధించింది, జనగామ ఒకటి బిఆర్ఎస్ గెలిచింది, గతంలో కాంగ్రెస్ పార్టీ 5,32,795 ఓట్లు, బిఆర్ఎస్ 5,27,576 ఓట్లు, బిజెపికి 65,457 ఓట్లు మాత్రమే వచ్చాయి, ఇక్కడ ఏ విధంగా చూసినా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్ బ్యాంక్ ఎక్కువగా ఉంది, ఇక్కడ బూర నరసయ్య గెలవాలంటే 5 నుండి 7 లక్షల ఓట్లు సాధించాలి, భువనగిరి పార్లమెంట్ లో 2 లక్షల 50 వేల గౌడ్స్ ఓట్లు ఉన్నాయి, గెలుపు కోసం బీసీ లందరూ ఏకమైతే తప్ప ఈ గెలుపు సాధ్యం కాదు, ఎలక్షన్ల ముందే హడావిడి చేసే బీసీ సంఘాలు ఇప్పుడు బీసీ వాదాన్ని పార్టీలకు అతీతంగా జై కొడతారా, ఒకవేళ కాంగ్రెస్, బిఆర్ఎస్ బీసీలకు టికెట్ కేటాయిస్తే మళ్లీ కథ మొదటికి వస్తుంది, ఒకవేళ ఈ రెండు పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చినట్లయితే, కచ్చితంగా బీసీ వాదాన్ని బ్రతికించవలసిన బాధ్యత బీసీ సంఘాలపై ఉంది, ఎన్నికల్లో బీసీ సంఘాలకు విషమ పరీక్ష, బీసీ సంఘాలు ఐక్యమత్యంగా ఉన్నాయి నిరూపించడానికి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను కచ్చితంగా గెలిపించాలి, అప్పుడే బీసీలలో రాజకీయ భవిష్యత్ పై ఆశాభావం ఏర్పడుతుంది.

# హోరెత్తిన ఆర్యవైశ్య ప్రచార జోరు..

**నా సేవలు వినియోగించుకోండి..**

**ఆర్యవైశ్య సంగం మండల పోటీలో పొద్దుటూరి నాగేశ్వరరావు..**



ఇల్లందు మార్చి 15 (జనంసాక్షి):
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఈనెల మార్చి 17న జరగబోయే ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్ష పోటీలో పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలని పొద్దుటూరు నాగేశ్వరరావు ఆర్యవైశ్యులను కోరారు. స్థానిక జగదాంబ సెంటర్ నందు ఆదిత్య సాయి ఫెర్టిలైజర్ షాప్ వ్యాపారస్తుడు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ఇల్లందు ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు తెలియచేశారు. ఈ సందర్భంగా పొద్దుటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మానవసేవ యే మాధవసేవ అనే నినాదంతో మీ ముందుకు సేవ చేయడానికి వస్తున్నానని, మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు.ఇప్పటికే ఇల్లందు పట్టణంతో పాటు ఇల్లందు పరిసర ప్రాంత గ్రామాలలో కూడా ప్రతి ఒక్కరి కుటుంబానికి వెళ్లి వ్యక్తిగతంగా కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరానని తెలియజేస్తూ, ప్రతి ఆర్యవైశ్య కుటుంబానికి ఏ సమయాన ఏ అవసరం వచ్చిన వారి వేన్నంటూ ఉండి, బీదవారైనా ఆర్యవైశ్యులకు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. దానికి ప్రతి ఒక్కరు స్పందిస్తూ, మా మద్దతు నీకే అని తనపై హర్షం వ్యక్తం చేశారని, ఈ సంతోషకరమైన విషయాన్ని మీకు తెలియ పరుస్తున్నానని అన్నారు.ఆర్యవైశ్యులందరిని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి తనకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తన వెంట పర్లేర్ల చంద్రశేఖర్, ఎలుగూరి నగేష్, మైలవరపు బసవయ్య, వేముల గురునాథం తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల (జనంసాక్షి):
చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్వాడి టీచర్ ఆర్.సైదమ్మ అన్నారు.పోషణ పక్షంలో భాగంగా నేరేడుచర్ల మండలం పులగంబండ తండా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి ఆమె అవగాహన కలిగించారు. ఈ నెల 09 నుంచి 23 వరకు పోషణపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని,ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలు, పప్పులు, పండ్లు కూరగాయలు, వేరువేరుగా, తీసుకోవాలనికోరారు. ప్రతి ఇంటిలో ఆకు కూరలు, పండ్ల మొక్కలు పెంచు కోవాలన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, భర్త లకు వంటల పోటీలు నిర్వహించారు.ర్యాలీ నిర్వహించి సరైన పోషణ,ఆరోగ్య తెలంగాణ గురించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయుడు ,పోలిశెట్టి శ్రీధర్,ఆయా కమ్లి,ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.జ్యోతి, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ జీవో జారీ పట్ల హర్షం వ్యక్తం

**నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వేమూరి సత్యనారాయణ**

మునగాల, మార్చి 15(జనంసాక్షి):



కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తు గురువారం జీవో విడుదల చేసిన సందర్భంగా మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వేమూరి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవడంతో పలువురు కమ్మ సంఘం నాయకులు కమ్మ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన విషయం విదితమే. అంతేగాకుండా పెద్ద ఎత్తున వినతులు మీడియా, సోషల్ మీడియా ద్వారా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుకు జీవో విడుదల చేయాలని అధికారులను ఆదేశించటంతో అధికారులు జీవో జారీ చేయడం సంతోషమని, ఈ కార్పొరేషన్ వల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారికి విద్య వైద్య ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని, ఈ కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ఏర్పాటు ప్రక్రియకు కృషి చేసిన రాష్ట్ర కమ్మ సంఘం నాయకులకు, కమ్మ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నేరేడుచర్ల (జనంసాక్షి):



పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డా.రవి నాయక్ అధ్యక్షతన పెంచికల్దిన్నే గ్రామంలో పశు వైద్యశాల నందు జడ్పీటీసీ రాపోలు నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 19 ఆవులకు,126 గేదెలకు మొత్తం 145పశువులకు టీకాలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,వూట్కూరి సైదులు, మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పెండెంవారి బాబు,కాంగ్రెస్ పార్టీ మండల సభ్యులు,వీరవామచినేని కృష్ణయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నాగరాజు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్,సిబ్బంది టి.నర్సింహా చారి,సబెరా,భాస్కర్, స్వప్న,గోపాల మిత్రలు,రామయ్య, సైదులు, భుజంగారావు, సాయి కృష్ణ లు,పాడిరైతులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల వాసవి క్లబ్ నూతన కార్యవర్గం

నేరేడుచర్ల (జనంసాక్షి) :





నేరేడుచర్ల వాసవి క్లబ్ కు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శుక్రవారం వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రకటించారు, అధ్యక్షుడిగా గెల్లీ లక్ష్మి నరసింహ రావు, ప్రధాన కార్యదర్శిగా జూలూరి అశోక్, కోశాధికారిగా తాళ్లూరి శ్రీనివాసులు ఎన్నికైనట్లు తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పి ఎస్ టి లు మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా అన్ని వర్గాల వారికి సేవలందిస్తూ ఉత్తమ క్లబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు, అంతర్జాతీయ, జాతీయ వాసవి క్లబ్ లు నిర్దేశించిన సేవా కార్యక్రమాలతో పాటు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు, ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణెఅరుణకుమారి,జిల్లా అధికారులు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్ ,వీరవల్లి శ్రీలత,వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లీ లక్ష్మీ ప్రసన్న, కోశాధికారి గరిణెజ్యోతి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి కేసు నమోదు

మేళ్లచెరువు (జనం సాక్షి)
ఈ నెల 13వ తారిఖున స్థానిక చెక్ పోస్ట్ వద్ద కారు –బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి హైదరా బాద్ లో చికిత్స పొందు తూ ఈనెల 14 వ తారీఖున మృతి చెందాడు.ఒకరి మృతికి కారకులైన ఇద్దరు వ్యక్తులను కోదాడ రూరల్ సీఐ అరెస్టు చేశారు. నిందితులు ,ఎస్కె.మదార్ తండ్రి పుల్లయ్య,డి.సతీష్ పుల్లయ్య ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన కారు Apo7 TD 3424 తవేరా కారు ఇంకా రిజిస్ట్రేషన్ నమోదు కాలేదని ఎస్సై తెలిపారు ఏదైనా వాహనాన్ని విక్రయించిన వ్యక్తులు ఏదైనా సంఘటన జరిగినట్లయితే వెంటనే సంబంధిత వాహన వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారుల ఆట కట్టించాలి

చండూరు (జనంసాక్షి)
జిల్లాలో పలువురు వడ్డీల వ్యాపారం పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అప్పు తీసుకున్న డబ్బులపై అధిక వడ్డీలు వసూళ్ళు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడం జరుగుతుందని వీరి ఆట కట్టించాల్సిన అవసరం ఎంతైనా వుందని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక ఉద్యమ నాయకుడు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్ర వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధర్మంగా, అధిక వడ్డీ దోపిడీకి పాల్పడే వారిపై చర్యల కొరకు జిల్లా ఎస్పీని కలిసి వివరించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్నికల ముందు బిజెపి హైడ్రామా

మోదీ, అమిత్ షా దాడి చేయించి అరెస్టు జేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక నేతలను అరెస్టు చేసిన సమయంలో కవితను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మోదీ, అమిత్ షా రైడ్స్, మ్యాచ్ ఫిక్స్ చేస్తున్నారని అన్నారు. మోదీ, కేడీ గల్లీలో కొట్లాడుకుంటారని ఢిల్లీలో దోస్తులవుతారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్షల కోట్లకు పడగెత్తిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతు న్నారని తాము ప్రశ్నిస్తే ఇన్నాళ్లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇక తెలంగాణలో ఉండదని.. బీజేపీ రెండు ఎంపీ సీట్లను కూడా రాష్ట్రంలో గెలవదని అన్నారు. నల్లధనాన్ని పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారని ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రతీ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. కుల, మత ఘర్షణల పేరుతో మళ్లీ మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో తమకు 14 నుంచి 15 ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని.. సెక్యులర్ పార్టీనే అందరినీ సమానంగా పాలిస్తుందని చెప్పారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వేల కోట్లు ఖర్చు పెట్టి గెలవాలని చూసినా.. ప్రజలు తమను గెలిపించారని చెప్పారు. ఇండియా కూటమిలో రాహుల్ గాంధీనే ప్రధాని అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## నోరూరించే హలీమ్ రుచులు..

అందించడం కోసం గత 20 సంవత్సరాలనుండి గ్రాండ్ హలీమ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని అన్నారు.రుచి,శుచి,శుభ్రతకు మారుపేరని అన్నారు.ప్లేట్ కేవలం 100 రూపాయలు మాత్రమే అని తెలిపారు. ఇది అరుదుగా దొరికే వంటకం కాబట్టి ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసికోని గ్రాండ్ హొటల్ వారి హలీమ్ రుచులు ఆస్వాదించాలని విజ్ఞప్తి చేసారు.

## పిల్లల చదువుపై తల్లిదండ్రుల ధోరణిలో మార్పు రావాలి

చేసుకోగా వీరిలో ఇద్దరు విద్యార్థులను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు.అరేంపుల లాస్యశ్రీ, ఇరిగు జెస్సికాను లాటరీ ద్వారా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల చదువు పట్ల తల్లిదండ్రుల ధోరణి మారాలన్నారు. పిల్లలను శారీరకంగా, ఆరోగ్యంగా పెంచాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ ఫోన్ ప్రభావంతో పిల్లలు ఆటలకు దూరం అవుతున్నారని, ఆటలు లేకపోవడంతో శారీరక శ్రమ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.నేటి తరుణంలో పిల్లలలో బలం లేకపోవడం దురదృష్టకరమని, అంగన్వాడిలో లభించే బలవర్ధక ఆహారంతో పాటు చిరు ధాన్యాలను అందించాలని తెలిపారు. పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యాక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె.లత, సోషల్ వెల్ఫేర్ జిల్లా కో ఆర్డినేటర్ పుండారిక చారి తదితరులు పాల్గొన్నారు.



# గురుదత్తా ఫౌండేషన్ సేవలు విస్తృత పరచి విద్య, వైద్య రంగాల్లో సేవలు అందించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం అర్బన్, మార్చి15(జనంసాక్షి): గురుదత్తా ఫౌండేషన్ సేవలు విస్తృత పరచి, విద్య, వైద్య రంగాల్లో ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం అర్బన్ మండలం పోలేపల్లి లోని గురుదత్తా ఫౌండేషన్ సందర్శించి, ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోరిక, ఆకాంక్షల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గురుదత్తా ఫౌండేషన్ కు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు, అప్రోచ్ రహదారులు చేపట్టాలని అన్నారు. రహదారి వెంబడి కావాల్సిన విద్యుత్ లైన్, స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నది ఒడ్డున సౌకర్యాలు కల్పించి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పన చేయాలన్నారు. మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. రెవిన్యూ అధికారులు సర్వే చేపట్టి, హద్దులు ఫిక్స్ చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రణాళిక చేయాలన్నారు. దానవాయిగూడెం చెక్ డ్యామ్ ఎత్తు పెంచాలన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు ఆలోచన చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపిందించాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి పామాయిల్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పట్టణ ఏసీపీ తిరుపతి రెడ్డి, గురుదత్తా ఫౌండేషన్ వి. లక్ష్మయ్య, సిహెచ్. వెంకటేశ్వర రావు, శంకరయ్య, కృష్ణయ్య, ప్రభాకరరావు, ప్రసాద్, రాంరెడ్డి, గోపాల్ రావు, మల్లారెడ్డి, రాయల నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ లో ప్రవేశం కోసం పదో తరగతి విద్యార్థులకు అవగాహన



మణుగూరు,మార్చి 15 (జనంసాక్షి): నిరుపేద విద్యార్థులు సాంకేతిక రంగాలలో రాణించాలన్న, త్వరగా ఉపాధి పొందాలన్న ఐటిఐ కోర్సు ఎంతో కీలకమన్నారు.శు క్రవారం మణుగూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ( కో ఎడ్యుకేషన్ )లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ ఐటీఐ శిక్షణ అధికారి జి రవి కుమార్ హాజరై మాట్లాడారు... పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐటిఐ ప్రవేశాల గురించి వివరించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ సారధ్యంలో మణుగూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఐటిఐ ఆవశ్యకతను, ప్రవేశాలకు సంబంధించిన వివరాలను తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఉన్న కోర్సుల వివరాలు, ప్రవేశాలు ఎలా పొందాలి, అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి నాగశ్రీ, ఏ టి ఓ ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

### - ఇల్లందు డిఎస్పి చంద్రభాను

ఆళ్లపల్లి మార్చి 15 (జనం సాక్షి)

పదో తరగతి పరీక్షల్లో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మర్కోడు గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్స్, ఎగ్జామ్స్ కు సంబంధించిన కిట్లు ,వాలీబాల్ కిట్టు పంపిణీ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ... పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని అన్నారు. పరీక్షలు అత్యంత శ్రద్ధతో రాయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐ సురేష్, ఎస్ ఐ రతీష్ ఏఎస్ఐ వెంకటరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసిన సురక్ష వెల్ఫేర్ సొసైటీ.

### - అభాగ్యులకు అండగా మేమున్నాం...

### - సొసైటీ వ్యవస్థాపకులు గుదిగొండ్ల రవికుమార్.

బూర్గంపహాడ్ మార్చి 15 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పరీక్షా సామాగ్రిని సురక్ష వెల్ఫేర్ సొసైటీ వారు అందజేశారు. విద్యార్థులు పరీక్షా సమయంలో ఇబ్బందులు పడకుండా పరీక్షలకు కావలసిన పాడ్స్, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్, షార్ప్నర్, స్కేల్స్, కంపాక్స్ లు 30 మంది విద్యార్థులకు అందజేసినట్లు సురక్ష వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు గుదిగొండ్ల రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద కాలంలో అభాగ్యులకు అండగా ఉంటామని అన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ తరపునుండి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, పేద ప్రజలకు, బడుగు, బలహీనవర్గాలకు తమ వంతు సాయం చేయడంలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సొసైటీ సభ్యులు తోకల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 నుంచి గోవిందరాజు జాతర



గుండాల: మార్చి15(జనంసాక్షి): సనప వంశీయుల ఇలవేల్పు గోవిందరాజు జాతరను ఈనెల 20 నుంచి నిర్వహించడం జరుగుతుందని సనప వంశీయులు తెలిపారు. శుక్రవారం చెట్టుపల్లిలో గోవిందరాజు జాతర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈనెల 20న బుధవారం దేవాలయ శుద్ధి, మంగళవాయిద్యాలతో తోరణభందన, 21న గురువారం ఒక్కపొద్దు దేవుడిని గద్దెలపైకి తీసుకవచ్చుట, ఊరేగింపు ఉంటుందని. 22న శుక్రవారం భక్తుల చెల్లింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ జాతర సందర్భంగా వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సనప కోటేశ్వరావు. సనప సుగుణరావు, తలపతి రాంబాబు, స్వామి, రాంచందర్, శ్రీను, జగ్గారావు, క్రిష్ణ, సుధాకర్, నాగేశ్వరావు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులను ఇచ్చే విత్తనాలను నాటాలి



గుండాల, మార్చి15(జనం సాక్షి)

ఖరీఫ్ లో నైనా, యాసంగిలోనైనా అధిక దిగుబడులను ఇచ్చే మొక్కజొన్న విత్తనాలను నాటుకోవాలని ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. శుక్రవారం ముత్తాపురం గ్రామంలో ప్రభాత సీడ్స్ హైబ్రీడ్ మొక్కజొన్న పంటపై రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఈ రకం మొక్కజొన్న పంటను సరైన యాజమాన్య పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడినిస్తుందని గుర్తు చేశారు. అధిక, తక్కువ వర్షపాతాలను తట్టుకుని పెద్దసైజు కంకితో పాటు, బరువుగల గింజను తీస్తుందని తెలిపారు. ఈ ప్రాంత రైతులు మంచి దిగుబడులను అందించే పంటలనే ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఎం పాండురంగారెడ్డి, ఏరియా మేనేజర్ సుబ్బారావు, మానాల ప్రణీత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం..
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు రుణపడి ఉంటాం..

కోదాడ,మార్చి 15(జనం సాక్షి): కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల పలువురు కమ్మ సంఘం కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రేణుక చౌదరి ల ఫ్లెక్సీ ల కి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ... పలువురు కమ్మ సంఘం నాయకులు....మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలించిన కమ్మ కార్పొరేషన్ సాధనకై ఎన్నో ఉద్యమాలు చేసిన పట్టించుకోనే నాధుడే లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తక్కువ సమయంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి కాకతీయ కమ్మ సంక్షేమసంఘం అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోదాడ గ్రామ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, టిడిపి రాష్ట్ర నాయకులు సైదేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్ ముత్తవరపు రామారావు, సజ్జ రామ్మోహన్రావు , నలజాల శ్రీనివాస్, కృష్ణారావు గోవిందరావు మల్లెల పుల్లయ్య సాధినేని అప్పారావు కోటేశ్వరావు నల్లపునేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## మైలారపు వెంకన్న సేవలు మరువలేనివి
### -ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మైలారపు వెంకన్న సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఈ నెల 3న టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మైలారపు వెంకన్న రోడ్ ప్రమాదంలో మరణించారు.శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జరిగిన మైలారపు వెంకన్న సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మైలారపు వెంకన్న ఒక మంచి గణిత ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడంలో కృషి చేశారని అన్నారు.అనేక ప్రజా ఉద్యమాలలో, ఉపాధ్యాయ ఉద్యమాలలో, అనేక పోరాటాలలో పాల్గొని ఉపాధ్యాయ రంగ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి తరపున రూ.6 లక్షల చెక్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు,ఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి కోశాధికారి, జి.నాగమణి, నల్గొండ జిల్లా అధ్యక్షులు వై.సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు యాకయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అరుణ, గేరా నరసింహ, వెంకటయ్య, దామోదర్, పాపిరెడ్డి, నాగేశ్వరరావు, కమల, రమేష్,ఆడం,రమేష్, శ్రీను, క్రాంతి ప్రభ, శ్రీనివాసచారి,ఆనంద్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళాభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు
### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

పినపాక, మార్చి 15(జనం సాక్షి): పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పినపాక మండల పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ఏడూళ్ళ బయ్యారం, మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. స్థానిక గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం పలు సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు మేలు జరిగే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. మహిళలు బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుందని, తద్వారా సమాజం, రాష్ట్రం బాగుండాలనే లక్ష్యం తో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు ఐదు అమలు చేశామన్నారు. మహిళ పేరుతోనే ఇళ్ళు రాబోతున్నాయని, భారతదేశంలో మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని, సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలుపవచ్చని, మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, తనను కలవడానికి ఎటువంటి పైరవీలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈ ఈ బీ మంగ్యా నాయక్, డీ ఈ సైదుల్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హెచ్ వీ రామ్ ప్రసాద్, ఏ ఈ రెహర్డ్ , ఎంపిడిఓ రామకృష్ణ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్సా ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, తోలెం కళ్యాణి, సురెడ్డి తిరుపతి రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, కొమరం వెంకటేశ్వర్లు, భద్రి, తోలెం అర్జున్, యాలం బుచ్చిబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కారం బాలకృష్ణ, వీ.వీరభద్రం, మాజీ సర్పంచులు, సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్లకు శిక్షణా సర్టిఫికెట్లు అందజేసిన డిఎం హెచ్ఓ. కోటా చలం

నేరేడుచర్ల (జనంసాక్షి) : నేరేడుచర్ల,పాలకవీడు మండలాల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సభ్యులకు సిపిఆర్ పై శుక్రవారం శిక్షణ, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా డిఎం హెచ్ ఓ డాక్టర్ కోటాచలం పాల్గొన్నారు. సిపిఆర్ పై నేరేడుచర్ల మండల వైద్యులు డాక్టర్ నాగిని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో నేరేడుచర్ల వైద్యాధికారులు శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా వైద్యాధికారులు, నేరేడుచర్ల గరిడేపల్లి కల్మలచెరువు, పెంచికలదిన్నె వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అధ్యక్షుడు భుజంగ రావు, నేరేడుచర్ల మండల అధ్యక్షుడు చిలుకూరు ఉపేంద్ర ప్రసాద్,పాలకవీడు మండల అధ్యక్షుడు మాల్యాల పిచ్చయ్య, రెండు మండలాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

కొండమల్లేపల్లి మార్చి 15 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాయి సిద్దార్థ పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకి తొమ్మిదోవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎలా అభివృద్ధి చెందాలో అనే అంశాలపై సవివరంగా వివరించారు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అదే విధంగా ముందుముందు ఎలా చదివి ఉత్తమ మార్గంలో అభివృద్ధి లోకి ఎలా రావాలో వివరించారు విద్యార్థులు మాట్లాడుతూ వాళ్ళు అనుభవాలు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు సి హెచ్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు రాజు, దుర్గశంకర్, రమేష్, రాజీవ్, ప్రసాద్, సఫియా, రాణి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేసిన ఈడి..
### ఖండించిన దిండిగల రాజేందర్..



ఇల్లందు, మార్చి 15 (జనం సాక్షి న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ నేత దిండిగల రాజేందర్ శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి గా వ్యవహరించాలసిన ఎన్ఫోర్సమెంట్ డైరెక్టరేట్ %డ% ఇన్కమటాక్స్ లాంటి అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పెటలో పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై దాడులను చేస్తూ అధికార దుర్వినియోగానకు పాల్పడుట జరుగుచున్నది.తెలంగాణా ఉద్యమ నాయకురాలు , భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శాసనమండలి సభ్యురాలు. కల్వకుంట్ల కవిత ఇంటిలో ఈరోజు ఢిల్లీ లిక్కర్ స్కాం పేరిట 4 గంటల పాటు సోదాలు జరిపి ఆమెను అరెస్ట్ చేయడం జరిగినది .పార్లిమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల చేస్తున్న సందర్భముగా ఎన్నికలలో లబ్ది పొందేందుకు శుక్రవారం కవితని అరెస్ట్ చేయడం జరిగినది . దీని వెనుక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అస్తము ఉన్నది . దీనికి గత 10 రోజుల క్రితం ప్రధాని . నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడే , అదే సభలో పాల్గొన రాష్ట్ర ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి, పాల్గొని అదే రోజు కవిత అరెస్ట్ కు స్కెచ్ వేయడం జరిగినది. ఈ చర్యతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తో కాంగ్రెస్ పార్టీ అంటకాగుతూ రెండు పార్టీలు కలిసి రాబోయే పార్లిమెంట్ ఎన్నికలలో లబ్ది పొందే చర్య అని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాము .కవిత లిక్కర్ స్కాం కేసు లో వేసిన పిటిషన్ మార్చ్ 19 వ తేదీన సుప్రీం కోర్టులో విచారణకు వస్తున్న సందర్భములో కాంగ్రెస్, బీజేపీ, పార్టీలు కలిసి రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిటిలో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీ నాయకురాలైన కవిత ని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య . ఈ అక్రమ అరెస్టు మేము తీవ్రముగాఖండిస్తున్నాము .ప్రజాస్వామ్యవాదులు అధికార దుర్వినియం చేస్తూ ప్రతిపక్ష నాయకులను వేధింపులకు గురిచేస్తున్న సంఘటనలను ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు .